నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

455 గ్రాముల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో ఖిల్లా రోడ్డు చౌరస్తాలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 455 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ దిలీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ఖిల్లా చౌరస్తాలో ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న షేక్ సమాద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి కానీ మరి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా అట్టి సమాచారం తెలిస్తే ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ 8712658973 నంబర్ కు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

ఎక్స్‌ప్రెస్ టికెట్.. డీలక్స్ ప్రయాణం



- సెమీడీలక్స్ సర్వీసులు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/నిజాంసాగర్

ఆదాయం పెంచుకునేందుకు ఆర్టీసీలో సెమీ డీలక్స్ సర్వీసులను అధికారులు ప్రారంభించారు. నిజామాబాద్ డిపో -2 నుంచి నిజామాబాద్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్‌కు, అదే విధంగా నిజామాబాద్ నుంచి జేబీఎస్‌కు బస్సు సర్వీసులను ప్రారంభించారు. అదే విధంగా నిజామాబాద్ నుంచి వర్ని, బాన్సువాడ మీదుగా నిజాంసాగర్ నుంచి మెదక్ నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు ప్రారంభించారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రద్దీ విపరీతంగా ఉండటం వలన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారి సౌకర్యార్థం దృష్ట్యా సెమీడీలక్స్ పేరుతో నూతన బస్ సర్వీస్‌లను ప్రారంభించడం జరిగిందని ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డి తెలిపారు. టికెట్ రేటు ఎక్స్‌ప్రెస్‌తో సమానం ఉంటుందని మహిళలకు ఈ బస్సులో టికెట్ వర్తిస్తుందని ఆయన తెలిపారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

క్రీడలతో ఆహ్లాదం, ఆనందం

- న్యాయవాదులకు క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవాదుల ఆట పోటీలను శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ న్యాయవాదులకు క్రీడలు నిర్వహించడం చాలా సంతోషకరం అని అన్నారు. క్రీడలు ఆడడం వలన ఎంతో ఆహ్లాదకరం, ఆనందం ఇస్తాయని మానసిక ఒత్తిడికి దూరం చేస్తాయని అన్నారు. న్యాయవాదులు ప్రతిరోజు కేసుల విషయాలలో మానసిక ఒత్తిడితో ఉంటారని, ఆటల పోటీలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడికి దూరంగా ఉండడమే కాకుండా మానసికంగా సంతృప్తి పొందుతారని అన్నారు. న్యాయవాదులు ఐక్యమత్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్, శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్,అదనపు జూనియర్ జడ్జి దీక్ష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోల శ్రీకాంత్ గౌడ్, జగన్నాథం, శ్యామ్ గోపాల్ రావు,శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చింతల గోపి, జాయింట్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రెటరీ శ్రవణ్ గౌడ్,లైబ్రరీ సెక్రెటరీ రజనీకాంత్, అమృత రావు, దామోదర్ రెడ్డి, రాజగోపాల్ గౌడ్, దేవరాజ్ గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

వ్యక్తిని రక్షించిన ముప్కాల్ పోలీసులు



నవతెలంగాణ-ముప్కాల్

పెర్కిట్ కోటార్మూర్ ప్రాంతానికి చెందిన 34 ఏళ్ల వ్యక్తి కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుందామని శుక్రవారం రోజు ఉదయం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతానికి వచ్చాడు. అట్టి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు స్థానికులు గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ముప్కాల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అట్టి వ్యక్తిని రక్షించారు. సదరు వ్యక్తి వివరాలు సేకరించి అతనికి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ముప్కాల్ పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతిపనికీ పైసలే

- మున్సిపల్ కార్పోరేషన్‌లో పలువురి అధికారుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు
- తాజాగా రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో ఏసీబీ సోదాలతో అక్రమాలు తేటతెల్లం



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్, కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్.. అవినీతి, అక్రమాలకు పరాకాష్టగా మారింది. ప్రతి పనికి పైసలు ముట్టజెప్పాల్సిందే. అప్పుడే పనులన్నీ చకచకా జరుగుతాయి. పైసలివ్వకుంటే ఏవేవో కారణాలు చెప్తూ కాలయాపన చేయడం పలువురి అధికారులకు పరిపాటిగా మారిందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నగదుతో పాటు లాబీయింగ్ చేస్తేనే పనులు సక్రమంగా జరుగు తాయని ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తులున్నట్టు ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ రెవెన్యూ నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడం జిల్లాలో కలకలం రేపింది. ఏకంగా 6.07 కోట్ల అక్రమాస్తులున్నట్టు గుర్తించగా.. అందులో నగదు రూ.2.93 కోట్లు ఉన్నట్టు తెలిపారు.

పక్కా ఆధారాలతో దాడులు..

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో యోగితా రాణా జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో రెవిన్యూ బిల్ కలెక్టర్‌గా పనిచేసిన నరేందర్ ఒక వృద్ధురాలికి సంబంధించిన పెన్షన్ డబ్బులను కాజేసినందుకు సస్పెన్షన్‌కు గురయ్యారు. తదనంతరం మళ్లీ మున్సిపల్‌లోనే తిరిగి విధులు చేపట్టారు. కాగా ఏండ్లుగా పాతుకుపోయి ఉంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్టు పక్కా ఆధారాలతో నరేందర్‌పై ఏసీబీకి ఫిర్యాదులు అందినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారు లు పక్కా ఆధారాలతో శుక్రవారం తెల్లవారు జామున ఏకకాలంలో నాలుగు చోట్ల సోదాలు చేపట్టారు. కీలక డాక్యు మెంట్ పత్రాలు, పెద్దమొత్తంలో నగదు, బంగారం గుర్తించారు. ఆయన వద్ద నుండి అధికారులు కీలక డాక్యు మెంట్ పత్రాలు, పెద్దమొత్తం లో నగదు, బంగారం గుర్తించారు.



నోట్లకట్టలను లెక్కిస్తున్న ఏసీబీ అధికారులు

వివాదాలకు దూరంగా.. ప్రజాప్రతినిధులకు దగ్గరగా..

నిజామాబాద్ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు చిరు ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించిన దాసరి నరేందర్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ హోదా వరకు పనిచేశారు. మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌కు మారినప్పటికీ నిజామాబాద్ కేంద్రంగానే ఆయన విధులు నిర్వర్తిస్తుండటం గమనార్హం. నరేందర్ ప్రజాప్రతినిధులు, అధికారులతో సన్నిహితంగా వివాదాలకు దూరంగా ఉంటారు. మున్సిపల్ కార్యాలయంలో కీలకమైన రెవెన్యూ విభాగంలో ఏండ్లుగా పాతుకుపోయి ఉన్నారు. సాధారణ బదిలీలు జరిగినప్పుడు సైతం ప్రజాప్రతినిధుల అండతో తిరిగి ఇక్కడికి చేరుకోవడం ఆయనకు సాధారణంగా మారింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నరేందర్‌కు బోధన్ మున్సిపాలిటీకి బదిలీ చేసినా.. రాజకీయ అండతో ఇక్కడి నుంచి బదిలీ కాలేదని సమాచారం. ఇంటి నెంబర్ల కేటాయింపు, ట్యాక్స్ వసూళ్లలో విషయంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి.

'కోట్ల' కట్టలు..

నరేందర్ ఇంట్లో నగదు నిల్వలు చూసి ఏసీబీ అధికారులు షాక్ తిన్నారు. కట్టలుగా నగదు ఉండడంతో వాటిని లెక్కించడానికి అప్పటికప్పుడు కౌంటింగ్ మిషన్లను తెప్పించారు. ఏకంగా రూ.6.07 కోట్ల విలువ చేసే అక్రమాస్తులన్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. నరేందర్ ఇంట్లో ఏకంగా రూ.2.93 కోట్ల నగదును గుర్తించారు. అలాగే ఆయన భార్య బ్యాంకు అకౌంట్లో రూ.1.10 కోట్ల నగదు ఉన్నట్లు తేల్చారు. అర కిలోకు పైగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 1.98 కోట్లు విలువ చేసే 17 స్థిరాస్తులను గుర్తించినట్లు ఏసీబీ అధికారికంగా ప్రకటించింది. అనంతరం నరేందరు ఏసీబీ తమ కస్టడీలోకి తీసుకుంది. ఉమ్మడి జిల్లాలో ఈ స్థాయిలో అక్రమాస్తులతో ఉద్యోగి పట్టుబడడం ఇదే మొదటిసారి. ఎక్కువగా బైపాస్‌రోడ్‌లోని స్థలాల పత్రాలే ఉన్నాయని సమాచారం. ఆయన అత్తవారి ఇల్లుండే నిర్మల్‌తో పాటు సోదరుడుతో పాటు మరో ఇద్దరు ఇండ్లలో ఏసీబీ సోదాలు చేసింది.



అవినీతి కట్టలు..

- మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- అక్రమాస్తులు రూ.6.07 ఉన్నట్లు గుర్తింపు
- వాటిల్లో రూ.2.93 కోట్ల నగదు

వివరాలు మెయిన్‌లో..

దేశాన్ని కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధానాలను

క్విట్‌ఇండియా స్ఫూర్తితో అడ్డుకుందాం

- బడ్జెట్‌ను సవరించి సామాన్యులకు రాయితీలు ఇవ్వాలి
- ట్రేడ్‌యూనియన్‌ల ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మ దహనం



కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేసి నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు తాకట్టుపెట్టే బిజెపి విధానాలను క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో అడ్డుకుందామని నాయకులు పిలుపునిచ్చారు. బడ్జెట్‌ను సవరించి సామాన్యులకు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాయింట్ ఫ్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ రోజైన ఆగస్టు 6న కేంద్ర బడ్జెట్‌ను నిరసించారు.

ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జి వి.ప్రభాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు శివ మాట్లాడారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం తరఫున పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేఖ బడ్జెట్‌గా ఉన్నదన్నారు. సామాన్యులపై 30 వేల కోట్ల రూపాయల పన్నుల భారం విధిస్తే, సంపన్నులు, కార్పొరేట్‌లకు మాత్రం 29 వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చారన్నారు. గత 10 సంవత్సరాల క్రితం అధికారం లోకి వచ్చే ముందు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఉన్న ఉద్యోగాలను ఉడబీకారని తెలిపారు. విదేశీ కార్పొరేట్ శక్తులకు ఐదు శాతం పన్ను మినహాయింపు చేయడానికి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను కారు చౌకగా అమ్మకం పెట్టేందుకు, విదేశీ పెట్టుబడులను విచ్చలవిడిగా ఆహ్వానం పలికేందుకు ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, గత బడ్జెట్ కేటాయింపులు మాదిరిగానే కేటాయింపులు ఉన్నాయి తప్ప, అదనంగా పెంచింది ఏమి లేదని అన్నారు. గిరిజనుల, దళితుల, బలహీన వర్గాల సంక్షేమానికి వర్గబెట్టింది ఏమీ లేదన్నారు. రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.దేవారం, సారా సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం బొంబాయి గంగారం, రైతు సంఘం వెంకటేష్, కంజర భూమయ్య, సాయిరెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కే.గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, రాజన్న మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు, ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



మొక్క నాటుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్వచ్ఛదనం-పచ్చదనంతో భాగంగా మొక్కలు పంపిణీ ఆరోగ్యకర జీవనాల కోసం ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ దండు నీతూకిరణ్‌తో కలిసి కలెక్టర్ శుక్రవారం చంద్రశేఖర్ కాలనీలో పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశీలిస్తూ, అక్కడక్కడా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, పరిసరాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇళ్ల ఆవరణలో విరివిగా మొక్కలు నాటే పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. దోమల నివారణ కోసం క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా జరిగేలా చూడాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కుళాయి గుంతలను పూడ్చివేయాలని, నివాస గృహాల నడుమ మురుగు జలాలు నిలువ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, తదితరులు ఉన్నారు.

కొత్తగా 15 గ్రామాలు

- నిజామాబాద్ జిల్లాలో 545 చేరిన గ్రామపంచాయతీల సంఖ్య



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో నూతనంగా 15 గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. వీటితో కలిపితే జిల్లా మొత్తం గ్రామపంచాయతీల సంఖ్య 545కు చేరింది.

గతేడాది 2023 జూలైలో గ్రామ పంచాయతీల ప్రతిపాదన పంపగా నూతనంగా జులై నెలలో గ్రామ పంచాయతీలను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ నియోజకవర్గంలో బాన్సువాడ నియోజకవర్గంలో గ్రామపంచాయతీలు నూతనంగా ఏర్పడ్డాయి. ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్మూర్ మండలం లోని చేపూర్ గ్రామం నుండి పల్లె నూతన గ్రామపంచాయతీ 9 వార్డులతో, మాక్లూర్ మండలంలో డీకంపల్లి గ్రామం నుండి రామస్వామి క్యాంప్ 7 వార్డులతో, గంగరమంద గ్రామము నుండి మెట్టు నూతన గ్రామపంచాయతీ 7 వార్డులతో, ఆంధ్ర నగర్ నుండి నూతన గ్రామపంచాయతీ జ్యోజీపేట్ 9 వార్డుల తో, కౌల్‌పూర్ గ్రామం నుండి నూతన గ్రామపంచాయతీ రైతు ఫారం 7 వార్డులతో ఏర్పాటు చేశారు.

బాన్సువాడ నియోజకవర్గంలో కోటగిరి మండలంలో నూతన గ్రామ పంచాయతీ జల్లాపల్లి గ్రామం నుండి జల్లపల్లి తండా 9 వార్డుల తో, జల్లాపల్లి గ్రామం 5 వార్డులతో, హేగ్డేల్లి గ్రామం నుండి బాకర్ ఫారం నూతన గ్రామపంచాయతీ 9 వార్డులతో, లింగాపూర్ గ్రామం నుండి ఎస్ ఆర్ కాలనీ 5 వార్డులతో, పోతంగల్ గ్రామం నుండి తిరుమలాపూర్ నూతన గ్రామపంచాయతీ 7 వార్డులతో, ఎక్లాస్పూర్ గ్రామం నుండి నూతన గ్రామపంచాయతీ ఎక్లాస్పూర్ క్యాంప్ 7 వార్డులతో, ఎత్తోండ గ్రామం నుండి నూతన గ్రామ పంచాయతీ ఎత్తోండ క్యాంప్ 9 వార్డులతో, సోంపూర్ గ్రామం నుండి నూతన గ్రామపంచాయతీ పీఎస్ఆర్ నాగర్ 7 వార్డులతో, వర్ని మండలంలోని తగిలేపల్లి గ్రామం నుండి రూప్లానయక్ తండా నూతన గ్రామ పంచాయతీ 7 వార్డులతో, రుద్రూర్ మండలంలోని ఆంబం గ్రామం నుండి కొందాపూర్ నూతన గ్రామపంచాయతీ 5 వార్డులతో ఏర్పడింది.

రెండు గ్రామాలకు గెజిట్ విడుదల

నాగిరెడ్డిపెట్ : నాగిరెడ్డిపేట్ మండలంలో నూతనంగా రెండు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటుకు పంచాయతీరాజ్ శాఖ గెజిట్ విడుదల చేసినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారి శుక్రవారం తెలిపారు. ఆత్మకూర్ గ్రామం నుంచి చిన్నఆత్మకూర్, ధర్మారెడ్డి నుంచి కన్నారెడ్డిని నూతన జీపీలుగా ఏర్పాడ్డాయి. దీంతో మండలంలో మొత్తం 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి.

రేషన్ డీలర్ల దరఖాస్తుదారులు రాత పరీక్ష

- బాన్సువాడ ఆఫీస్‌లో 14న ఎంపిక



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)/ఎల్లారెడ్డి

బాన్సువాడ డివిజన్ లోని 10 మండల కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 28 రేషన్ దుకాణాలకు డీలర్ల నియామకనికి నోటిఫికేషన్ జారీ చెయ్యడంతో 297 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీనితో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షను ఆర్డీవో రమేష్ రాథోడ్ పరిశీలించారు. 297 మంది దరఖాస్తు చేసుకోగా నేడు 285 మంది దరఖాస్తుదారులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఎంపికకు రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 14వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వీరివెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎల్లారెడ్డి మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 54 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారని, ఈ పరీక్ష కేంద్రాన్ని ఆర్డీవో మన్నె ప్రభాకర్ స్థానిక ఎస్సై మహేష్ తో కలిసి తనిఖీ చేశారు. రాత పరీక్ష విజయవంతంగా ముగిసిందని త్వరలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థికసాయం అదజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన ఆశావర్కర్ న్యాకపు లక్ష్మీ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైంది. కాగా తను పనిచేస్తున్న మెండోరా ఆరోగ్య కేంద్రంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురికావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి బాధిత కుటుంబానికి అండగా రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆ డబ్బులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, బుల్లెట్ రాంరెడ్డి, రెంజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భాషిత పాఠశాలలో అంతర్జాతీయ అబాకస్


అబాకస్ వేడుకలో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ అబాకస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ.. అబాకస్ ద్వారా విద్యార్థులకు గణితంలో మంచి నైపుణ్యాన్ని పెంచడానికి, మానసిక శక్తిని మెరుగుపరచడం కోసం అంతేకాకుండా విద్యార్థులకు సులభంగా లెక్కలు నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను మరొకసారి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులో ప్రయాణించి.. బహుమతి పొందండి


మాట్లాడుతున్న డిపో మేనేజర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్టిసి ప్రధాన కార్యాలయం వారి ఆదేశాల మేరకు నిజామాబాద్ నుంచి వరంగల్ రూట్ నందు నూతనంగా ప్రవేశ పెట్టిన డీలక్స్ బస్సుల యందు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టినట్టు డిపో మేనేజర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గిఫ్ట్ బాక్సు నుండి డ్రాతీసి ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా జూలై 15 నుండి 31 మధ్య కాలంలో నిజామాబాద్ నుంచి వరంగల్ రూట్లో ప్రయాణం చేసిన ముగ్గురు మహిళా ప్రయాణికులను ఈనెల 09న నిజామాబాద్ ప్రధాన బస్టాండు నందు సౌత్ ఇండియా షాపింగ్ మాల్, నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో డ్రా ద్వారా మహిళా విజేతలుగా విజయలక్ష్మి (పెద్దపల్లి), సౌజన్య, (ఆర్మూర్), వసంత (కమ్మర్‌పల్లి) నిలిచారు. మహిళా ప్రయాణికులు డీలక్స్ బస్సులలో నిజామాబాద్ నుండి వరంగల్ రూట్‌లలో ప్రయాణించి బహుమతులు పొందగలరని డిపో మేనేజర్ అన్నారు. ఈ విజేతలకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్, నిజామాబాద్ వారి సౌజన్యంతో బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ అశోక్‌కుమార్, నిజామాబాద్-1 డిపో మేనేజర్ బీ.ఎస్.ఆనంద్, అసిస్టెంట్ మేనేజర్, స్టేషన్ మేనేజర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో మాజీ మంత్రి మండవ జన్మదిన వేడుకలు



డిచ్‌పల్లి : జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/సిరికొండ

తెలంగాణ యూనివర్సిటీలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షుడు పుప్పాల రవి మాట్లాడుతూ మండవ వెంకటేశ్వరరావు తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి ఎనలేని సేవ చేశారన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన నేత ఆయన అని, తెలంగాణ యూనివర్సిటీకి ప్రత్యేకంగా అన్ని విధాలుగా ఎల్లవేళలా అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తున్న ఏకైక నేత మండవ అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అభివృద్ధి చేసిన ఘనత మండవకు దక్కుతుందని వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ నాగరాజు, కాంటాక్ట్ ప్రొఫెసర్ దత్త హరి, గంగ కిషన్, యూనివర్సిటి ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ఉపాధ్యక్షులు రాజేందర్, నవీన్ కుమార్, శ్రీకాంత్, నాయకులు బాలాజీ, అలియాస్, మహేందర్, మహేష్, ధర్మ, రవీందర్ నాయక్, నరేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించారు. అనంతరం విద్యార్థులకు, ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బండారి నరేష్, దేగాం సాయిలు, చల్ల రాజారెడ్డి, పంచ భాస్కర్‌రెడ్డి, ముషీర్, సదానంద్, వాల్యా, పరంగి, మోచి నరసయ్య, దేగం సురేష్, కొలిపాక రాజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.


సిరికొండ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్టును జీపీగా ప్రకటించడం పట్ల హర్షం


సంబరాలు చేసుకుంటున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గంగరమంద గ్రామం నుంచి విడిపోయి మెట్టు గ్రామం ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఏర్పడింది. దానికి సంబంధించిన గెజిట్ రావడంతో గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దమనుషులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి డ్యాన్సులు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది.

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశం కోసం మరో పోరాటం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వరదయ్య

నవతెలంగాణ-బోధన్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశం కోసం మరో పోరాటం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వరదయ్య పిలుపునిచ్చారు. గురువారం బోధన్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దేశ స్వాతంత్ర్యం ప్రస్తుతం కార్పొరేట్ల, అవినీతి రాజకీయ నాయకుల దోపిడీకి గురవుతుందని అన్నారు. అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కార్ ఈ దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అన్నారు. భూములు, గనులు, బ్యాంకులు, రైల్వేలైన్లు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ చివరికి రక్షణ రంగాలను సైతం తమ అనుచరులకు కట్టబెడుతున్నారని అన్నారు. మరోవైపు ఈ దేశంలో నిరుద్యోగం, ఆకలి చావులు పెరుగుతున్నాయని తెలిపారు. కార్మికులను కట్టు బానిసలు చేసే చట్టాలను అమలు చేస్తున్నారని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే పట్టించుకోవడంలేదని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు లేవని ఉద్యోగ భద్రత లేదని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు లేవని ఎన్నిసార్లు విన్నవించుకున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఈ దేశ పౌరులు వెట్టి చాకిరీ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఎంతో నమ్మకంతో మూడవసారి ఈ దేశ ప్రజలు గెలిపిస్తే బీజేపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఏమీ మేలు కలగలేదని అన్నారు. కాబట్టి ఈ దేశం మేలు కోసం రైతులు, కార్మికులు, యువకులు, మహిళలు ఏకతాటిపైకి వచ్చి దేశ రక్షణ కోసం పోరాటం చేయాల్సిన అవసరముందని అన్నారు. లేకపోతే భవిష్యత్ తరాలు తీవ్ర నష్టానికి గురికావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.గంగాధరప్ప, గంగామణి, పత్రి ఎల్లయ్య, సిఐటియు నాయకులు దాసి గోపి, పేట పోశెట్టి, ఐఎఫ్‌టీయూ నాయకులు పోశెట్టి, పట్నం రాములు, బి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

16 నుంచి పీడీఎస్‌యూ శిక్షణా తరగతులు

- జయప్రదం చేయాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పిడిఎస్‌యు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 16, 17, 18 తేదీలలో సిద్దిపేటలో నిర్వహించనున్నట్టు పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలోనీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతుల బ్రోచర్స్‌ను విడుదల చేశారు. అనంతరం నాయకులు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) పురుడోసుకొని 50 ఏండ్లు నిండిందని, ఈ 50 ఏళ్ల ప్రస్థానంలో నిత్యనిర్బంధం అక్రమ అరెస్టులను జైళ్లను ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మరెన్నో విజయాలను సాధించిందని వివరించారు. నేడు విద్యారంగంలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమతమవుతున్నారని, నేడు సోషల్ మీడియా కేరియారిజం వ్యక్తిగత చింతన వలన విద్యార్థుల మెదళ్లను ఆలోజింప చేయకుండా చేస్తుందన్నారు. ఈ తరుణంలో విద్యార్థుల సమిష్టి తత్వాన్ని మరింత పెంచి వారిని రాజకీయంగా, సాంస్కృతికంగా, సామాజికంగా తీర్చిదిద్దడానికి తద్వారా బలమైన విద్యార్థి పోరాటం నిర్మించడానికి, విద్యారంగ సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు డా.దత్తహరి, టీయూ పి.డి.ఎస్.యూ కార్యదర్శి జయంతి, నాయకులు ప్రిన్స్, అక్షయ్, బిందు, రాకేష్, లహరి, అఖిల్, బాలాజీ, మధు, రాజేందర్, దర్శు, మహేందర్, నరేందర్, అలియాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకులు

వన మహోత్సవం నిర్వహించిన రెడ్‌క్రాస్ సొసైటీ


మొక్కలు నాటుతున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనం నినాదంతో శుక్రవారం మండలంలోని రాంపూర్ డి గ్రామంలో గల ప్రభుత్వ, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా వృద్ధాశ్రమంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాయాగౌడ్, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారిని రసూల్ బీ, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, పవర్‌గ్రిడ్ అధికారి ప్రభాకర్, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ రాజేష్, డిచ్‌పల్లి మండల్ ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, ఏపిఓ, టెక్నికల్ అధికారిని అరుంధతి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి దివ్య వేముల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

నవతెలంగాణ-కంఠేశ్వర్

జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాద దంపతులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేస్తున్న నిరసన, ఆందోళన శుక్రవారం రెండవ రోజు కొనసాగించినట్టు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రెండు రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం జిల్లాకోర్టు చౌరస్తాలో న్యాయవాదుల మానవహారంతో మానవతా విలువలు పోలీసులకు గుర్తు చేసినట్లు తెలిపారు. చట్టాన్ని రక్షించాల్సిన జనగామ పోలీసులు, చట్ట విరుద్ధంగా వ్యవహరించడం క్షమించరాని నేరమని జగన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాల్సిన పోలీసులే క్రిమినల్ చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జనగామలోని న్యాయవాదులు కోర్టు ఉత్తర్వుల మేరకే వాటి సమాచారాన్ని తెలియజేయడానికి వెళ్లారని కానీ పోలీసులు రాక్షసుల వలే వ్యవహరించడం వారి నేరమయ వ్యవహారశైలిని తెలియజేస్తుందని అన్నారు. ఆందోళన కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు రజిత, శ్రీధర్, గైక్వాడ్, సుదర్శన్‌రావు, సాయిలు, మానిక్ రాజు, వినయ్ కుమార్, భిక్షపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాదులు

ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న బైక్‌లు

- చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదారాబాద్ ఆసుపత్రికి తరలించారు. గురువారం రాత్రి చికిత్స పొందుతూ శ్రీరాముల శ్రీకాంత్ (26) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. గత నాలుగు రోజులక్రితం రాత్రి సమయంలో ఎదురు ఎదురుగా బైకులు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. పవన్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నవీన్ చేయి విరిగింది. శ్రీకాంత్‌కు తీవ్రమైన గాయాలు కావడంతో హైదారాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందడంతో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు.


శ్రీరాముల శ్రీకాంత్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం

- తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం రావడం తెలంగాణ యూనివర్సిటీకి గర్వకారణమని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎం.యాదగిరి పేర్కొన్నారు. ఆ అవకాశం తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కె.విజయశాంతి. ఎ.జ్యోతి (తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ కామారెడ్డి), శివప్రసాద్, సాయిరాం (గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజామాబాద్)కు దక్కడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా రిజిస్ట్రార్ తన తన కార్యాలయంలో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా గొప్ప అనుభూతిని పొందవచ్చునన్నారు. దీని ద్వారా దేశ సమైక్యత సమగ్రతపై అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో పీఠిక, హక్కులు, విధులతోపాటు దేశం ఎదుర్కొంటున్న పేదరికం, నిరుద్యోగం, ఆదాయం అసమానతలు వంటి అంశాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కొండ రవీందర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారిని చంద్రకళ, జూనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రొఫెసర్

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

- ఐసిడిఎస్ మండల సూపర్‌వైజర్ విజయరాణి

నవతెలంగాణ-ఎడపల్లి

పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసిడిఎస్ ఎడపల్లి మండల సూపర్‌వైజర్ విజయరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయరాణి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరిగా పట్టాలన్నారు. తల్లిపాలు చాలా శ్రేష్ఠమైనవని తెలిపారు. రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఎలాంటి వ్యాధులు రాకుండా ముర్రుపాలు ఎంతో దోహద పడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. చిన్నారుల పట్ల తల్లులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, అలాగే వెల్ఫేర్స్ యూనియన్ ఎడపల్లి అధ్యక్షులు హేమమాలిని, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఇనాయత్‌నగర్, అమీర్‌నగర్, నర్సాపూర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీల్లో అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటేందుకు సిద్ధం చేసిన మొక్కల వివరాలను నర్సరీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వన మహోత్సవం, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలలో ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు, నర్సరీలో ప్రస్తుతం ఇంకా ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయన్న వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఇనాయత్‌నగర్, నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీలత, జులేఖ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ కూలీలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు ఫర్నీచర్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో అవసర నిమిత్తం కావలసిన ఫర్నీచర్ ఆఫీస్ టేబుల్, ఆఫీస్ వీల్‌చెర్, విజిటర్స్ చెర్స్‌ను ట్రాఫిక్ సిఐ వొడి రమేష్‌కు అందజేసినట్టు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. తమ ఆఫీస్ కొరకు ఫర్నీచర్ అవసరముందని వారి దృష్టికి తీసుకువెళ్లడంతో అందుకు వెంటనే స్పందించి కేవలం 4రోజులలోనే ఈ ఫర్నీచర్‌ను పోలీస్‌స్టేషన్‌కు అందజేసినట్టు తెలిపారు. అందులో భాగంగానే సామాజిక సేవలో ఎల్లప్పుడూ నివేదన్ ముందు వరుసలో ఉంటాడని అభినందిస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డీజే దయానంద్, బొచ్కర్ వేణు, జెస్సు ఆనంద్, బెల్దార్ శ్రీనివాస్, కాశీనాథ్, గోపి, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


ఫర్నీచర్ అందజేసిన జీజీ ఫౌండేషన్ సభ్యులు

బి.పి.ఎడ్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజు చెల్లింపునకు 13 గడువు

- అపరాధ రుసుం రూ.100తో 14వరకు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో 2021-2022 సంవత్సరం బిపిఎడ్ ఒకటవ, రెండవ, మూడవ, నాలుగవ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజు 13 ఆగస్టు వరకు చెల్లించవచ్చని, రూ.100 అపరాధ రుసుముతో 14-08 వరకు చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్.ఎం.అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు అరుణ పేర్కొన్నారు.

వరికి తెగుళ్లు.. నివారణకు సూచనలు చేసిన ఏవో

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరి పంటలో కాండం తొలుచు పురుగు, బ్యాక్టీరియా ఎండా కు తెగులు వ్యాప్తి గుర్తించినట్టు తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరోపైరిఫాస్ 50 ఈసి ఎకరానికి 250 మి.లీ. లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేయాలని, బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ మందును ఎకరానికి 50 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచించారు. వరి పంటలో చీడపీడలు తెగుళ్ల వ్యాప్తి కనపడినప్పుడు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని పై పాటుగా రసాయనిక ఎరువులను వాడరాదని రైతులకు సూచించారు.



పంటను పరిశీలిస్తున్న ఏవో, రైతులు

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం యువజన కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సిద్ధి రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీనివాస్, పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పండ్లు అందజేస్తున్న నాయకులు

గిరిజన హక్కులపై దాడులు ఆపాలి

- **గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మోతిరామ్ నాయక్**

నవతెలంగాణ-గాంధారి

గిరిజన హక్కులపై ప్రభుత్వ దాడులు ఆపాలని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మోతిరామ్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మోతిరామ్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులకు రక్షణ లేకుండా రక్షణ కవచంగా ఉన్న ఐదు ఆరు షెడ్యూల్‌ను బలహీనపరిచి అటవీ సంపద అటవీ హక్కుల చట్టం అమలు చేయడం లేదన్నారు. అటవీ సంపద అంతా ఖనిజ వనరులు కూడా స్వదేశీ, విదేశీ కంపెనిలు తన అధీనంలో చేసుకుని గిరిజనుల నుంచి అడవి నుంచి తీసుకెల్లె ప్రయత్నం జరుగుతున్నాయి. ఐదు ఆరు షెడ్యూల్లో స్వయంపాలన అమలు కావడం లేదు. రాష్ట్ర శాసనసభలో గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలన్నారు. ఏరియాలో గ్రామసభ అనుమతి తీర్మానం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరో సంస్థకు అప్పగించి భూమిని బదిలైం చడం లాంటి జరుగుతున్నాయి. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం కపట ప్రేమను గిరిజనులపై ఉసిగొలిపి భూమి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం ఆపాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి గిరిజనులకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. గిరిజనులను రుణ విముక్తి చేసే విధంగా చర్యలు చేపట్టి వాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు కావాలని పేర్కొన్నారు. రాబోయే కాలంలో గిరిజనుల హక్కుల కోసం దేశవ్యాప్త పోరాటాన్ని తీసుకో వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రకాష్, మధు, సవాయిరాం, బలిరాం, సూర్య నాయక్, క్రిస్టియన్, శంకర్, నాయకులు, పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించిన గిరిజన నాయకులు

గాంధారి : గాంధారి మండలంలోని గౌరరం గ్రామంలో ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ఆధునిక సమాజిక గత కాలపు ఆనవాళ్ల ఆధునిక ఆదివాసి ప్రజలు అని అన్నారు. సమిష్టి జీవన పద్ధతులు, సమజీవనం, పారదర్శకతకు నిలువెత్తు నిదర్శనం అని వారు బతుకు పోరాటంలో ఆరితేరిన వారు అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షుడు శేకర్, గ్రామ అధ్యక్షుడు రాములు, నకేష్ గ్రామ ప్రజలు, గ్రామ మువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగుల పంచమి వేడుకలు

నవతెలంగాణ-గాంధారి/పిట్లం/సదాశివనగర్/మద్నూర్

గాంధారి, పిట్లం, సదాశివనగర్ మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో, పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ముల కండ్లు కడిగి కట్నకానుకలు సమర్పించుకున్నారు.



గాంధారిలో పూజలు చేస్తున్న మహిళలు

మద్నూర్ : మండల కేంద్రంలోని మహిళలంతా ఎల్లమ్మ చెరువు కట్ట నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఆవుపాలు, జొన్న ప్యాలాలు నాగదేవతకు ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లకు పాలతో కండ్లు కడిగారు. ఈ పండుగకు ప్రత్యేకమైన వంట తాలుకల పాశం, కుటుంబీకులతో కలిసి భోజనాలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ గోశాల ఆవుల పాలు గ్రామ ప్రజలకు గోశాల చైర్మన్ గాండ్ల సంజయ్ శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున ఆవు పాలు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా పంపిణీ చేస్తారు.

నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నిజాంసాగర్

విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 కేవీ నెలవారి నిర్వహణ కారణంగా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మల్లూర్, అచ్చంపేట్, నర్సింగ్ రావు పల్లి, నిజంసాగర్ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది, కావున వినియోగాదారులు సహకరించగలరని కోరారు.

11న హలో మాదిగ చలో బిచ్కుంద

- **విజయోత్సవ సభకు తరలిరావాలి : ఎమ్మార్పీఎస్**

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హలో మాదిగ చలో 11న బిచ్కుంద కార్యక్రమంపై అవగాహన శుక్రవారం కల్పించారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం 11.00 గంటలకు బిచ్కుంద మండలం కేంద్రంలో ఎస్సీ వర్గీరణ విజయోత్సవ బహిరంగ సభ స్థలం మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు పాల్గొననున్నారని తెలిపారు. మాదిగ జాతి సంఘాల నాయకులు, మాదిగ జాతి ఉపకులాల వారు ప్రతి ఒక్కరూ వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ నాయకులు షేకాపూర్ తుకారం, పెద్ద టాక్లి గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు విలాస్ గైక్వాడ్, నాయకులు, కార్యకర్తలు, పిలుపునిచ్చారు.

రూ.25 కే జాతీయ జెండా

నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 15న జరుపుకునే స్వతంత్ర దినోత్సవం కోసం రూ.25 కే జాతీయ జెండా మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌లో అందుబాటులో ఉన్నట్లు పోస్ట్ ఆఫీస్ డిపార్ట్మెంటల్ అధికారులు తెలిపారు. మండల ప్రజలు పంద్రాగస్టు కోసం జాతీయ జెండాను పోస్ట్ ఆఫీస్‌లో కొనుగోలు చేసుకోవాలని అధికారులు కోరారు.

ఏఈలకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన ఏలేటి నరేష్ రెడ్డి పంచాయతీ రాజ్ ఏఈగా, ఎర్రవాటి యోగేశ్వర్, ఏలేటి వంశీకృష్ణారెడ్డి ఇరిగేషన్ ఏఈగా నియమితులైనందుకు మాజీ ఉపసర్పంచ్ చుక్క సాయాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నర్సింలు, మాజీ ఎంపీపీ రాజయ్య, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లింగం, శివారెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు నవీన్ రెడ్డి, కండక్టర్ బాలరాజ్ గౌడ్, బాలసాయిలు, సాయిలు, రాజు, హన్మాండ్లు పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నీరు నిల్వకుండా చూడాలి

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

నవతెలంగాణ-రామారెడ్డి

నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. స్వచ్ఛ ధనం- పచ్చదనం చివరి రోజు కార్యక్రమంలో మండల కేంద్రంలో శుక్రవారం పాల్గొన్నారు. స్థానిక పాఠశాలలో, కస్తూర్బా గురుకుల పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. మధ్యాహ్న భోజనాన్ని, రికార్డులను పరిశీలించారు. కస్తూర్బా గురుకుల పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మద్దికుంట లో డి యల్ పి ఓ శ్రీనివాస్ తో కలిసి ఎంపీడీవో తిరుపతిరెడ్డి స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పరిశుభ్రత పరిశీలించి, ఇళ్ల వద్ద నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏ పి ఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, గడ్డం అరవింద్ రెడ్డి, వైద్య బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



విద్యార్థులతో కలిసిమొక్కలు నాటుతున్న శ్రీనినివాస్‌రెడ్డి

ఆదివాసీల హక్కులపై అవగాహన ఉండాలి

- **ఘనంగా ఆదివాసి దినోత్సవంలో ఆర్డీవో రమేశ్‌రాథోడ్**



ఆదివాసి దినోత్సవంలో పాల్గొన్న ఆర్డీవో, గిరిజనులు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం బాన్సువాడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ ఆర్డీఓ రమేష్ రాథోడ్,కలశాల ప్రిన్సిపాల్ గంగాధర్ విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోని గిరిజన యువతకు గిరిజన చట్టాలు హక్కులపైన అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన వసతి గృహ సంరక్షురాలు భారతి, విద్యార్థిని విద్యార్థులు గిరిజన నాయకులు మోహన్ నాయక్ నరేష్ రాథోడ్, పోలీస్ సిబ్బంది బుజ్జిక్క తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-దోమకొండ

దోమ కొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ అలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్, కమిటీ ఆధ్వర్యంలో నూతన షెడ్డు నిర్మాణం కోసం భూమి పూజా శుక్రవారం చేశారు. ముదిరాజ్ పెద్దమ్మ ఆలయం అభివృద్ధి కి కోసం సంఘము, దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నామని దాతలు తమ వంతు సహకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బోయిని సత్యం, కామిండ్ల నర్సింలు,ముదిరాజ్ సంఘము సభ్యులు అబ్రబోయిన రాజు, రాజేందర్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ

ఎస్సైకి భగవద్గీత అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై రంజిత్‌కు శుక్రవారం ఎంపిటిసిల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ భగవద్గీతను అందజేశారు. అంతకుముందు సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గురుకులంలో ఇంటర్‌లో ఖాళీలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవ రావు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూపులో 12, ఎచ్ఇసి గ్రూపులో 20 ఏ అర్ లో 1 లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తమను సంప్రదించి సూచించారు.

పకృతివనం పచ్చదనంగా ఉండాలి

- **రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి షఫీవుల్లా**

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో ఉన్న బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలను సంరక్షించి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి షఫీవుల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని భిక్కనూరు పట్టణం, లక్ష్మీ దేవునిపల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో ఉన్న బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనాలలోని మొక్కలు, పెరిగిన చెట్లను పరిశీలించారు. ఖాళీ స్థలం లేకుండా ప్రతి చోటా బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు నాటాలని, ప్రకృతి వనం మొత్తం పచ్చదనం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిద్ధ రామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న కోనేరును పరిశీలించారు.



పల్లె పకృతి వనం పరిశీలిస్తున్న అధికారి షఫీవుల్లా

మాజీ సర్పంచుల బిల్లులు ఇవ్వాలని వినతి...

గత ప్రభుత్వ కాలంలో పదవి కాలం చేపట్టిన మాజీ సర్పంచుల గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇవ్వాలని మండల మాజీ సర్పంచులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వానికి తెలియజేసి బిల్లులు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రజిత, ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్

- **ప్రారంభించిన జిల్లా ఎస్పీ సింధుశర్మ**

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్‌ని జిల్లా ఎస్పీ సింధు శర్మ శుక్రవారం ప్రారంభించారు. జిల్లాలో మొదటి సారిగా, ఎక్కడా లేని విధంగా పట్టణ పోలీసు స్టేషన్ లో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన పట్టణ సీఐ చంద్ర శేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్‌ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు బాగున్నాయని, ఇలాగే పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచిం చారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ నీ ప్రారంభించి, స్కూల్ పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్ , పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టాస్కోర్స్ సిఐ తిరుపతయ్య సిబ్బంది, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



చిల్డ్రన్ పార్క్ ప్రారంభించి పిల్లలకు నోట్‌బుక్కులు పెన్నులు అందజేస్తున్న ఎస్పీ

నూతన చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్ వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన చట్టాలపై సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం ఏ సలీం మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత చట్టం, భారతీయ నాగరికత సురక్ష సంహిత చట్టం, భారతీయ సాక్ష్యము లా చట్టాలపై అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పిస్తూ, సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం అని అన్నారు. అవినీతి అక్రమాలను తేట తెల్లం చేయడానికి పని చేస్తుందని విద్యార్థులకు సూచించారు. చట్టాలను కుటుంబ సభ్యులతోపాటు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సహ చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా సంయుక్త కార్యదర్శి సంకి రతన్ కుమార్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, న్యాయవాది శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మానవ మనుగడకు చెట్లే ఆధారం

- **అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీలు**
- **మొక్కలు నాటిన అధికారులు, ఎమ్మెల్యేలు**

నవతెలంగాణ-కామారెడ్డి/ఎల్లారెడ్డి/పిట్లం/నిజాంసాగర్

మానవ మనుగడకు చెట్లే ఆధారమని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అటవీశాఖ అధికారులు పిలుపు నిచ్చారు. అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామారెడ్డి పరిధిలోని నరసన్నపల్లి వద్ద గల అటవీశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయా వరణంలో మొక్కలు నాటారు. అడవిలో చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు బాగున్నాయన్నారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ జిల్లా అధికారి నికిత, డివిజన్ అధికారి రామకృష్ణ, కామారెడ్డిరేంజ్ అధికారి రమేష్, దివ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు ఆకుల రూప రవి కుమార్, శ్రీకాంత్, నరేందర్, శ్రీనివాస్, అట విశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అటవీ శాఖ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటి పెంచాలని చెట్లను నరికి ప్రాణవాయువు కొరతకు కారణం కావద్దంటూ నినాదాలు చేస్తూ గాంధీ చౌక్ నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చెట్ల ఆవశ్యకత మానవ మనుగడకు ఎంతో ముఖ్యమని,నాటిన మొక్కలను పెంచే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి అటవీ శాఖ రేంజ్ అధికారి ఓంకార్ తో పాటు బీట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పిట్లం : మానవ మడమడకు మొక్కలే కీలకమని మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి ప్రసన్న అన్నారు. శుక్రవారం మండలంలోని గోడమే గావ్ గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి రక్షించాలని సూచించారు. కాలుష్య నివారణకు , మానవులకు స్వచ్ఛమైన ఆక్సిజన్ మొక్కల వల్లే లభిస్తుందని వివరించారు. కాగా మండల కేంద్ర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఫారెస్ట్ అధికారులు పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఉపాధి హామీ ఏపీవో శివకుమార్, పంచాయితీ సెక్రెటరీ యాదగిరి, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బంజేపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సానిటేషన్ పనులను ప్రతిరోజు చేయాలని దానితోపాటు మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేపియాలని, మంచి నీటి ట్యాంక్‌లో నందు క్లోరినేషన్ చేయించాలని ఆయన పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి భీమ్ రావు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో ర్యాలీ చేపట్టిన అటవీశాఖ అధికారులు



పిట్లం : గోడమేగావ్‌లో మొక్కలు నాటుతున్న ఫారెస్టు అధికారులు

యూనివర్సిటీలో తీజ్ వేడుకలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బంజారాల తీజ్ పండుగ వేడుకలను తెలంగాణ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి పాల్గొని మాట్లాడుతూ.. బంజారాల సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. వచ్చే తరాలకు ఈ సాంప్రదాయాలను అందించాలని సూచించారు. ప్రొఫెసర్ శాంతాదేవి మాట్లాడుతూ.. యూనివర్సిటీలో తీజ్ పండుగను నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ప్రొఫెసర్ కిరణ్ రాథోడ్ మాట్లాడుతూ తీజ్ పండుగ సంస్కృతి సంప్రదాయాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ఈ సాంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని శ్రీను రాథోడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాగర్ నాయక్, శ్రీనునాయక్, శ్రీకాంత్, సంజయ్, లక్ష్మణ్, రతన్, మోహన్ నాయక్, చందర్ నాయక్, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

దండిగుట్టలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-రెంజల్


తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

మండలంలోని దండిగుట్ట గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పడితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అలాగే తల్లులు ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఆమె సూచించారు. అంగన్వాడి చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేస్తుందని, చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారికి పోషకాహారాన్ని అందజేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రాజమణి, పిల్లల తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

- స్వచ్ఛదనం పచ్చదనంలో పలువురు వక్తలు

నవతెలంగాణ-విలేకరుల బృందం


బోధన్: మొక్కలు నాటిన న్యాయవాదులు


ముప్కాల్: మాట్లాడుతున్న అధికారులు


నవీపేట్‌లో...

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా పలుచోట్ల మొక్కలు నాటారు.

బోధన్ : బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది మొక్కలు నాటారు. బోధన్ 5వ అదనపు జిల్లా జడ్జి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, మేజిస్ట్రేట్ మర్కల్ పూజిత, అదనపు మేజిస్ట్రేట్ సాయి శివ, కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి రవికుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఆవశ్యకత గురించి వివరించారు. నాటిన మొక్కలను వృక్షాలుగా పెరిగే వరకు కాపాడటం, సంరక్షించడం మన బాధ్యత అన్నారు. వృక్షాల వలన పర్యావరణం రక్షించబడుతుందని సూచించారు. దీంతోపాటు సమాజానికి, మానవ మనవ మనుగడకు అవసరమైన స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పాటు పండ్లు, ఫలాలు లభిస్తాయని చెప్పారు. చెట్ల వలన ఎంతో మేలు ఉందని, అడవులు అంతరించడం వలన భూతాపం పెరిగి అనేక అనర్థాలు జరుగుతాయని అన్నారు. మొక్కలు నాటడం ప్రజలందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ 2వ తరగతి మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి, బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోశెట్టి, కార్యదర్శి కొట్టేశ్వర రావు, బోధన్ అడ్వకేట్ హౌసింగ్ సహకార సంఘం అధ్యక్షులు ఎం.గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.వి హన్మంతరావు, ఉపాధ్యక్షులు బాణోత్ రమేష్, ప్రభుత్వ న్యాయవాది గౌస్‌ఉద్దీన్, ఏజీపీ బి.రవీందర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్.పి.సమ్మయ్య, సీనియర్ న్యాయవాదులు బి.రాములు, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జె.నందకుమార్, ఏజాజ్ అహ్మద్, రాజు పటేల్, దత్తాత్రిరావు, ఎస్.ఈశ్వర్, తర్ల శంకర్, అజయ్, ధర్మయ్య, టి.రఘు, గోపి, గంగాధర్‌గౌడ్, లక్ష్మణ్, కోర్టు, పోలీస్ శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం, పచ్చదనంలో జెడ్పీ సీఇఓ..

మాక్లూర్ : మండల కేంద్రంలో స్వచదనం పచ్చదనం కార్యక్రమానికి జెడ్పీ సిఇఓ ఉషా శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ సూచించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తన్నా, ఎంపీడీఓ క్రాంతి, ఎంపీఓ శ్రీనివాస్ , కార్యదర్శి రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిపల్లిలో మొక్కలు పంపిణీ

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో స్థానిక కౌన్సిలర్ ఆకుల రాము మొక్కలను శుక్రవారం పంపిణీ చేశారు. మొక్కలను నాటిన వారు వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం మారుతిరెడ్డి, భూపేందర్, పెర్కిట్ చిట్టిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'..

ముప్కాల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం 'ప్రభుత్వ సంస్థలు-బహిరంగ ప్రదేశాల శుభ్రతల'పై పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్, నల్లూర్, వెంచిర్యాల, రెంజర్ల గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ రంగ సంస్థలపై అవగాహన కల్పించారు. శుక్రవారం రోజుతో ప్రభుత్వం నిర్దేశించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాలు ముగిసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి స్రవంతి, ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, ఎంపీవో యం.డి.గౌస్ మోహిమోద్దీన్, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : మండలంలోని గడ్కోలు గ్రామంలో పచ్చదనం పరిశుభ్రం కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, యఫ్ఆర్ఓ యంవి నాయక్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ గంగారావు, గ్రామ సెక్రెటరీ ముగ్ధం, మిషన్ భగీరథ సూపర్వైజర్ హేమంత్, కారోబార్ సాయిలు, గ్రామ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నాలేశ్వర్‌లో స్వచ్ఛదనం - పచ్చదనం..

నవీపేట్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాళేశ్వర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో శుక్రవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా అందరూ జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి రాజు, కారోబార్ భుజంగ్‌రావు, గ్రామస్తులు చిన్నదొడ్డి ప్రవీణ్, కాసారి రాజన్న, తోట పోతన్న, బీమారెడ్డి, సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కార్యదర్శి..

రెంజల్ : మండలంలోని పేపర్‌మిల్లు గ్రామంలోని ప్రైమరీ పాఠశాల ఆవరణలో ఇన్చార్జి గ్రామ కార్యదర్శి జక్కుల భాస్కర్ మొక్కలు నాటారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజున పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలాలలో మొక్కలు నాటినట్టు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది నసీర్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలు, బహిరంగ ప్రదేశాలు శుభ్రత..

డిచ్‌పల్లి : ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రాంపూర్.డి గ్రామంలో జరిగే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయగౌడ్ పాల్గొన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల సంస్థలు, పరిసరాలను శుభ్రం చేయించాలని సూచించారు. గ్రామపంచాయతీల్లోని అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. ఇంటి ఆవరణలో నిలిచిపోయిన నీటిని తొలగించుకోవాలని, అన్ని కుటుంబాలు తమ ఇండ్లను శుభ్రపరచుకుంటూ, ఉపయోగించని పాత సామానులలో నిల్వ ఉన్న నీటిని తొలగింపచేయాలని అన్నారు. అన్ని కార్యాలయాలు డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. ఇంటి పరిసర ఆవరణలో టీ కప్పులు, టైర్లు, సీసాలు వంటి వస్తువులలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని వివరించారు. అవసరం లేని వస్తువులు ఉన్నటువంటి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలింపచేయాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాంపూర్ గ్రామంలోని వృద్ధాశ్రమంలో, ప్రభుత్వ స్థలంలో, పాఠశాలలో 2వేల మొక్కలను నాటే కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.యోహాన్ (డిస్ట్రిక్ డిప్యూటీ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ నిజామాబాద్) యం.పి.డి.ఓ. రవీందర్, యం.పి.ఓ. శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసిల్దార్ డిచ్‌పల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మొక్కలు పంపిణీ..

రెంజల్ : మండలంలోని కూనేపల్లి జిల్లా పరిషత్, ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు గ్రామ ప్రత్యేక అధికారి, సూపరింటెండెంట్ హెచ్.శ్రీనివాస్ మొక్కలను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థితో రెండు మొక్కలు చొప్పున తమ ఇంట్లో పెరట్లో నాటించాలని వారు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మొక్కలను సంరక్షించే బాధ్యతను తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ, క్షేత్ర సహాయకుడు యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, అంగన్వాడి కార్యకర్తలు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

వీరన్నగుట్టలో స్వచ్ఛదనం పచ్చదనం..

రెంజల్ : మండలంలోని వీరన్నగుట్ట గ్రామపంచాయతీ ఆవరణలో స్వచదనం పచ్చదనం చివరి రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ యాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాజు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త విజయ, అంగన్వాడీలు విజయలక్ష్మి బి.శాంత, ఆశావర్కర్లు కవితా, స్రవంతి, కారోబార్ బాబా తదితరులు పాల్గొన్నారు.

నూతన చైర్మన్‌కు సన్మానం


చైర్మన్‌ను సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్‌లు

నవతెలంగాణ-నందిపేట్

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (ఐడీసీఎంఎస్) నూతన చైర్మన్ తారాచందు నాయక్‌ను సొసైటీ చైర్మన్‌లు సన్మానించారు. శుక్రవారం ప్రమాణస్వీకారం చేయడంతో చైర్మన్‌ను బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, చింరాజ్‌పల్లి సొసైటీ చైర్మన్ బోంకం గంగారెడ్డి ఐడీసీఎంఎస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి హర్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

డీసీఎంఎస్ చైర్మన్‌ను సన్మానించిన బంజారా నాయకులు



డీసీఎంఎస్ చైర్మెన్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్‌ను బంజారా మండల నాయకులు సన్మానించినట్టు మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ తెలిపారు. తారాచంద్‌ను నాయకులు శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అప్పల రాజన్న, మునిపెల్లి అనంతరెడ్డి, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ తహసీల్దార్‌గా మొహమ్మద్ షబ్బీర్

నవతెలంగాణ-భీంగల్



భీంగల్ తహసీల్దార్‌గా మొహమ్మద్ షబ్బీర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా మాక్లూర్ మండలం నుంచి భీంగల్‌కు బదిలీ అయ్యారు. బదిలీల్లో భాగంగా శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. నూతన తహసీల్దార్ షబ్బీర్‌ను తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది సన్మానించారు.

ఘనంగా నాగుల పంచమి

నవతెలంగాణ-బోధన్


కమక్మర్‌పల్లి: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

నాగుల పంచమిని పురస్కరించుకుని శుక్రవారం బోధన్ పట్టణంలోని 31 వార్డులో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే ఏకచక్రేశ్వర ఆలయం వద్ద నాగ దేవత మందిరం వద్ద మహిళలు పుట్టలో పాలుపోసి పూజలు నిర్వహించారు.

ఎడపల్లి : ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల కేంద్రాల్లోని, ఆయా గ్రామాలతో పాటు ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం నాగుల పంచమి పండుగను మహిళలు, ప్రజలు ఘనంగా నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో నాగపంచమి వేడుకలు

ఆర్మూర్ : పట్టణంతో పాటు పలు గ్రామాలలోనూ ఆలూర్ మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం నాగుల పంచమి వేడుకలు భక్తి శ్రద్ధతో నిర్వహించారు. ఈ సందర్భంగా జంబి హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకులు నర్సింగ్ రావు మాట్లాడుతూ.. చవితికి విశిష్టమైన ప్రాశస్త్యం ఉందని వివనరించారు. నాగుల చవితినాడు నాగదేవతను ఆరాధించినట్లయితే సర్వకార్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.

ఆవుపాల పంపిణీ..

పట్టణంలో పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్ మాతృమూర్తి ఖాందేష్ గంగుబాయి ఆధ్వర్యంలో జిరాయత్‌నగర్‌లో స్వంత ఇంటివద్ద ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 470 మంది ప్రజలకు, భక్తులకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, కుటుంభ సభ్యులు ఖాందేష్ గంగుబాయ్, ఖాందేష్ నరేందర్, ఖాందేష్ సురేష్, ఖాందేష్ వెంకట వైభవ్, ఖాందేష్ నాగలత తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండలంలోని పలు గ్రామాల్లో నాగ పంచమి ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మహిళలు పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల శుక్రవారం నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి గ్రామాల్లోని ఆలయాల్లో, గ్రామాల శివారులో ఉన్న పాముల పుట్టల వద్ద మహిళల ప్రత్యేక పూజలతో సందడి నెలకొంది.

ముప్కాల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నల్లూర్, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాల్లో శుక్రవారం ఉదయం మహిళలు నాగ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రెంజల్ : మండలంలోని పలు గ్రామాలలో నాగ పంచమి వేడుకలను నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భాగంగా పుట్టలో ఆవుపాలు పోసి నైవేద్యం సమర్పించారు.

పోతంగల్ : మండల కేంద్రంలో మహిళలు నాగుల చవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో నాగన్న గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాత పోతంగల్ సూదం స్వర్ణలత, కొత్త పోతంగల్ స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆవుపాలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వర్ణిశంకర్, కేశ వీరేశం, వివేకానంద అధ్యక్షులు సితాలే మోహన్, వడ్ల దత్తు, ఉపాధ్యక్షులు రమేష్‌గౌడ్, సాయ గౌడ్, మోటాడి శంకర్, బిజెపి బసంత్, సూదం భూమయ్య, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

నాగుల పంచమి

నిజామాబాద్ సిటీ: నాగుల పంచమి సందర్భంగా నగరంలోని గల పాముల పుట్ట వద్ద మహిళలు, యువతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆవుపాలు పంపిణీ..

కంఠేశ్వర్ : నగరంలోని వర్ని రోడ్ చౌరస్తా వద్ద ఇందూరు గోసేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆవుపాలు పంపిణీ చేశారు. శుక్రవారం నాగుల పంచమిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇందూరు భూ సేవ సమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఆవుపాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇందూర్ గోసేవ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, శ్రీకాంత్, శివన్, సుమన్, సందీప్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

- జీపీ కార్యదర్శి శ్రీధర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామంలో ప్రతి ఒక్కరూ నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూనే తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వీధులలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు నీటి నిల్వపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ముడిపడి ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిని ఉంచకుండా చూసుకోవాలన్నారు. దాంట్లో నీరు నిల్వ ఉంటే లార్వా పెరిగి దోమలు వృద్ధి చెంది రోగాలు విజృంభిస్తాయన్నారు. కార్యక్రమంలో తిర్మన్‌పల్లి ఏఎన్ఎంలు శారద, భానుప్రియ, కారోబార్ పిల్లి నరేందర్, ఆశ కార్యకర్త బండ ప్రమీల (బండ సౌందర్య) తోపాటు తదితరులు పాల్గొన్నారు.


నీటిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని నాగేంద్రనగర్ గ్రామంలో గల నాగేంద్రుని ఆలయ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని గ్రామానికి చెందిన నాయకులు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. నాగుల పంచమి పండగను పురస్కరించుకుని మానాల మోహన్‌రెడ్డి నాగేంద్రుని ఆలయాన్ని సందర్శించి, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆయన్ను కలిసి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వెంకయ్య గారి రవి, ఏర్గట్ల మాజీ జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రాన్ని అందజేస్తున్న పలువురు

నూతన తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మాక్లూర్

మండలానికి బది లీపై వచ్చిన మండల తహసీల్దార్ శేఖర్‌కు బీజేపీ మండల శాఖ తరపున శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చింత ప్రవీణ్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఓబిసి మోర్చా కన్వీనర్ గంగోని వినోద్, మండల కోశాధికారి, శక్తి కేంద్రం ఇంచార్జి దేదావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగర శివారులోని అపార్ట్‌మెంట్‌లో నాణ్యత లోపం


మాట్లాడుతున్న బాధితులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర శివారులోని ముబారక్‌నగర్‌లో గల ఒక అపార్ట్‌మెంట్‌లో నిర్మాణంలో నాణ్యత లోపంతో బిల్డర్ నిర్మించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాధితులు తెలిపారు. గురువారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. నాణ్యత లోపంతో నిర్మించిన అపార్ట్మెంట్లో తాము ఇబ్బంది పడుతున్నట్లు అపార్ట్మెంట్ నివాసితులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో అపార్ట్మెంట్ బాధితులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన


నీటి నిల్వపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-బాల్కొండ

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలు శుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కిసాన్‌నగర్ పిహెచ్‌సీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక దేవి, జూనియర్ అసిస్టెంట్ భూమారెడ్డి, కారోబార్ గణేష్, హెల్త్ సూపర్వైజర్ మేరీ, ఏఎన్ఎం విమల, ఆశా కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

- స్వచ్ఛదనం-పచ్చదనంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే


కమక్మర్‌పల్లిలో మొక్కలు నాటుతున్న అధికారులు


ఆర్మూర్‌లోని మోడల్ స్కూల్‌లో..


కంఠేశ్వర్ : మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్/కమ్మర్‌పల్లి

మొక్కలను నాటి సంరక్షించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తాలో జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే హాజరై జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకమని తెలియజేశారు. వనమహోత్సవం సందర్భంగా మనందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షణను ఉద్యమంలా చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వికాస్ మీనా ఐఎఫ్ఎస్, సుధాకర్ డీఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓ సంజయ్, ఎఫ్ఆర్ఓ రాధికా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి సంరక్షించాలని ఫారెస్ట్ డివిజనల్ అధికారి భవాని శంకర్ అన్నారు. పట్టణంలోని మోడల్ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా డివిజన్ ఫారెస్ట్ అధికారుల బృందం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పచ్చదనంతో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్, మాధవి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని అటవీ రేంజ్ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి సాయగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులతో కలిసి మొక్కను నాటారు.

ఈ సందర్భంగా సాయగౌడ్ మాట్లాడుతూ.. మొక్కల మీదే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. చెట్లు లేకపోతే మానవ మనుగడే లేదని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి పెంచడమే పరిష్కారమని తెలిపారు. నేడు మనం నాటిన మొక్కలే వృక్షాలై భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్‌ను అందిస్తాయన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచడం ప్రజలు తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. రేంజ్ అధికారి రవీందర్ మాట్లాడుతూ.. అడవులను సంరక్షిం చేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. అటవీ రేంజ్ పరిధిలో అనుమతులు లేకుండా చెట్లను నరికితే చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. రేంజ్ పరిధిలో ఎక్కడైనా చెట్లు నరికివేతకు గురైతే తమ సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపిఓ విద్యానంద్, అటవీ రేంజ్ అధికారి బి.రవీందర్, డిప్యూటీ రేంజ్ అధికారులు ఏ.శ్రీనివాస్, బి.దేవిదాస్, టి.మహేందర్ కుమార్, అటవీ బీట్ అధికారులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమా, కార్యాలయ సిబ్బంది, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుచ్చి మల్లయ్య కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శేఖర్, పాల్గొన్నారు.

పోలీస్ కస్టడీలో యూనియన్ బ్యాంక్ మేనేజర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఖాతాదారులతో పాటు బ్యాంకును మోసగించిన కేసులో అరెస్ట్ చేసి జైలులో ఉన్న యూనియన్ బ్యాంకు మేనేజర్ అజయ్‌ను 3 రోజులు పోలీసు కస్టడీకి జిల్లా కోర్టు అనుమతించింది. శుక్రవారం ఉదయం పోలీసులు అజయ్‌ను జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు. పెద్దబజార్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న సమయంలో మేనేజర్ అజయ్ పలువురు ఖాతాదారులను నమ్మించి నగదును తన వ్యక్తిగత అకౌంట్లోకి మళ్లించుకున్నాడు. బాధితులు ఇటీవల నాలుగో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మేనేజర్ అజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. మొత్తం 42 మంది బాధితుల నుంచి సుమారు రూ.4కోట్లు తీసుకున్నట్లు తెలిసింది. మేనేజర్ పోస్టును అడ్డం పెట్టుకుని ఇటు ఖాతాదారులను, అటు బ్యాంకును మోసగించినట్లు పోలీసులు తమ ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఈ డబ్బును షేర్ మార్కెట్‌లో పెట్టి నష్టపోయినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈ నెల 2న ఆయనను అరెస్టు చేసి కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అనంతరం దర్యాప్తు కోసం కస్టడీ కోరుతూ పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు. ఇందుకు కోర్టు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు అజయ్‌ను విచారించనున్నారు.

కిసాన్ ఖేత్ అధ్యక్షుడికి సన్మానం


కిషన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా నియమితులైన వర్ని మండలం జాకోర గ్రామానికి చెందిన శనిగారం కిషన్‌ను బాన్సువాడ పట్టణంలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మెన్ కాసుల బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కిసాన్ ఖేత్ అధ్యక్షులు వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

పలు గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి, ఇనాయత్‌నగర్ గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రెండు గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. చౌట్‌పల్లిలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, దానిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగా జమున, ఈజీఎస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరరీ ఏటివోకు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

కలెక్టరేట్‌లోని జిల్లా ట్రెజరరీ ఆఫీసు నందు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా మంచిర్యాల నుంచి నిజామాబాద్‌కు బదిలీపై వచ్చిన సంధ్యారాణికి తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఏటీవోను సన్మానించిన వారిలో నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాదరావు, కోశాధికారి రాధాకిషన్, యూనియన్ నాయకులు మేరీ, ఫ్లారెన్స్ ఈవియల్ నారాయణ, ప్రసాద్, తదితరులున్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలుచేసి దళితులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలుచేసి దళితులను ఆదుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిఆర్ శివప్రసాద్ అనానరు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని దళిత కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయాలని తెలిపారు. మాల, మాదిగ కార్పొరేషన్ పేరుమీద కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వాటికి సంవత్సరానికి 700 కోట్లు ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్‌కి రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేసి దళిత యువకులకు ఉపాధి కల్పించాలని, ముఖ్యంగా చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్‌కుమార్, ప్రతాప్, బాలకృష్ణ, సంజీవ్, కెప్టెన్ రాజు, పవర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న మేనేజర్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని జనగం రాజన్న అనారోగ్యంతో ఇటీవల చనిపోయాడు. బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్మూర్ బ్రాంచ్ తరపున 5,36,700 రూపాయల బీమా చెక్కును నామిని అయిన అతని భార్య జనగం పోసానికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ సిరిపురం సయేందర్, ఇన్సూరెన్స్ అడ్వైజర్ నిఖిల్ కుమార్ తదితరులున్నారు.

నాలుగు రకాల ఎలక్ట్రానిక్ ఆటోలు ప్రారంభం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ముబారక్‌నగర్‌లో అతుల్ కంపెనీ సంబంధించిన కొత్త టెక్నాలజీతో ఆటోలను నేషనల్ హెడ్ యోగేష్ రంజన్ శుక్రవారం ప్రారంభించారు. సుశ్రీ ఆటోమొబైల్స్ వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డీలర్ సుధాకర్‌రెడ్డి గత 20 సంవత్సరాలుగా అనుభవంతో ఈ రంగంలో అతుల్ కంపెనీ ప్రస్తుతం ఆయన ఆధ్వర్యంలో నడపడం చాలా సంతోషమని అన్నారు. ఒక్కో వాహనం 207 కిలోమీటర్లు చార్జింగ్‌తో నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ వాహనాలు 4 రకాల మోడల్స్ శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ మోడల్స్, అతుల్‌రిక్, ఎనర్జీ స్కేర్, జెమిని ప్యాసింజర్, మొబైల్ స్కేర్ మోడల్స్ ఈ షోరూంలో ఫైనాన్స్ సౌకర్యంతో అందుబాటులోకి తీసుకొచ్చారు. సెన్సార్ల నుంచి స్వేచ్ఛ రేడియేషన్ లేని ఎయిర్ కూల్డ్ ఇంజన్ అతి తక్కువ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ఆటోమొబైల్స్ డీలర్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఇమ్రాన్ బాషా, సిబ్బంది సేల్స్ మేనేజర్ సంబంధిత స్టాఫ్ పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో నిలిచిన అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్

- లిఫ్ట్‌లోనే ఇరుక్కుపోయిన ఐదుగురు చిన్నారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సాంకేతిక లోపంతో అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ నిలిచిపోగా అందులో ఐదుగురు చిన్నారులు ఇరుక్కుపోయిన ఘటన గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో ఆర్మూర్ రోడ్‌లో గల సాయిప్రియనగర్ ప్రాంతంలో సాయి అత్కారి అపార్ట్‌మెంట్‌లో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయి అత్కారి అపార్ట్‌మెంట్‌లోని వివిధ ఫ్లాట్లలో ఉండే చిన్నారులు విరాజిత్, విహాన్, దన్వీ, అద్వైత్, విక్షిత్‌లు లిఫ్టులో వెళుతుండగా సాంకేతిక లోపంతో లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది. దానితో చిన్నారుల కుటుంబ సభ్యులు సంబంధిత బిల్డర్‌కు ఫోన్ చేసినా స్పందించలేదు. చివరకు మెకానిక్‌ను రప్పించి లిఫ్ట్‌ను తెరిచి పిల్లలను క్షేమంగా కాపాడారు. బిల్డర్ నాసిరకపు పనుల కారణంగానే తమకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తాయని అపార్ట్‌మెంట్ వాసులు వాపోయారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ బిల్డర్ నాసిరకపు పనులు చేపట్టడం వలన ఇలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ వేడుకలు


జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్/భీంగల్

జాతీయ యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్‌తో సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిదని, కార్యకర్తల కష్టం చాలా ఉందని రానున్న రోజుల్లో అందరికి సముచిత న్యాయం జరిగేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు విజయ్ అగర్వాల్, పట్టణ ఓబీసీ సెల్ దొండి రమణ, ఆకుల రాము, యువజన కాంగ్రెస్ నాయకులు ఇర్ఫాన్, అల్లపూర్ సాయికిరణ్, కండె కిరణ్, శ్రీనివాస్ అగర్వాల్, దేవేందర్ రెడ్డి, టైగర్ శ్రీనివాస్‌గౌడ్, నరేష్, శ్రీకాంత్, శుశాంత్, మోసిన్, వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెందర్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : భారత దేశ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి రాష్ట్రంలో అధికారం చేపట్టడానికి కీలక పాత్ర పోషించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన నూకల దశరథ్ వైద్య ఖర్చుల కోసం తనవంతుగా గ్రామానికి చెందిన బద్దం చిన్న రాజేశ్వర్ రూ.10వేల ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆర్మూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దశరథ్ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గ్రామస్తులు మంచి మనసుతో తోచినంత సహాయం అందించాలని వారి కుటుంబం కుటుంబ సభ్యులు స్థానిక సోషల్ మీడియా గ్రూపులో విన్నవించారు. దీంతో స్పందించిన ఎంతో మంది తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఆర్థిక సహాయం అందించే దాతలు 9948439154 నంబర్‌కు 'ఫోన్ పే' చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విన్నవించారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం


నవీపేట్ : కొమురంభీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


నందిపేట్‌లో..


మాక్లూర్‌లో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

నవీపేట్ : మండల కేంద్రంలోని తడగాం, దర్యాపూర్, మహంతం గ్రామాలలో ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ జెండాను ఎగరవేసి కొమురంభీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో పర్యావ రణాన్ని రక్షిస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసీల రక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మేకల నర్సయ్య సుంకరి రాజు, రవి, పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ : మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం యువత మాట్లాడుతూ.. ఆదివాసీల అభివృద్ధికి కృషిచేసిన పోరాట యోధులు మహనీయ బిర్సా ముండా, కోమురం భీమ్ స్మరించుకుంటూ ప్రతియేటా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం సభ్యులు బొంత ప్రసాద్, చింతకుంట పవన్ కళ్యాణ్, యువకులు గడ్డం శ్రీకాంత్, గడ్డం అశోక్, గడ్డం నడిపి సాయిలు, గడ్డం రంజిత్, గడ్డం హరీష్, గడ్డం ప్రశాంత్, బొంత సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఆదివాసి జెండావిష్కరణ..

ఆర్మూర్ : మండలంలోని ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్ ఆధ్వర్యంలో ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సింగిరెడ్డి సాయిలు, బైరి మోహన్, ప్రశాంత్, హరిబాబు, గంగ నరసయ్య పాల్గొన్నారు.

మాక్లూర్ : మండలంలోని మానిక్‌బండార్ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మండల అధ్యక్షులు ఆకుల రవి, గ్రామపెద్ద మనుషులు మంచిప్ప భూపతి, చేపూరి నవీన్, చేపూర్ మహేష్, సురగరి శ్రీను, ఎల్ల శ్రీను పాల్గొన్నారు.

ఆహార కల్తీపై సర్వే-వినియోగదారుల చైతన్యం


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

"ఆహార కల్తీ లేని నిజామాబాద్" తద్వారా క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా జాగ్రత్తలే లక్ష్యంగా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో "ఆహార కల్తీపై సర్వే-వినియోగదారుల చైతన్యం" కార్యక్రమాలను ప్రారంభించింది. వివిధ ఆహార పదార్థాలలో కల్తీని అరికట్టడానికి ఆహార కల్తీ నిరోధక శాఖ, లీగల్ మెట్రాలజీ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, అగ్‌మార్క్ మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖ, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్‌లు విధులు నిర్వర్తించడంతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు క్రియాశీలక పాత్ర వహిస్తున్నాయని, ఇలాంటి ప్రభుత్వ సేవలపై వినియోగదారులను చైతన్య వంతులను చేస్తూ, హానికరమైన ఆహార కల్తీ అరికట్టబడని పరిస్థితులపై ఇందుర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆహార సర్వే నేటి నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభిస్తున్నదని వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి అన్నారు. పాలలో కల్తీ పట్ల జాగ్రత్తకై అమలులోకి తెచ్చిన ఫోర్టిఫైడ్ విధానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా అవుతున్న ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాలలో లోటుపా ట్లపై కూడా వినియోగదారుల సంఘాలు సర్వే నిర్వహించను న్నదని తెలిపారు. ఆహార కల్తీపై సర్వే స్వచ్ఛందంగా నిజామా బాద్ జిల్లాలోనే కాకుండా తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి తెలిపారు. కేంద్రం ప్రభుత్వ పరంగా అంగన్వాడీ సెంటర్‌ల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, గడప రవికుమార్‌లు పాల్గొన్నారు.

భూ కబ్జాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, కోటార్మూర్ పట్టణంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జివి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక కమిటీ వేసి, విచారణ జరిపించి న్యాయం చేస్తానని ఆర్డిఓ హామీ ఇచ్చినట్టు తెలిపా రు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు కలిగొట గంగాధర్, జెస్సు అనిల్, నాయకులు ఆకుల శ్రీనివాస్, సుంకరి రంగన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, ప్రధాన కార్యదర్శి యుగేందర్, నాయకులు అరె రాజేశ్వర్, కిరణ్, కుమార్, చిట్టీ భజన్నా, బీజేవైఎం పట్టణాధ్యక్షులు ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షులు భాశెట్టి రాజకుమార్, తోట నారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-బోధన్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) అంకిత్ శుక్రవారం మండలంలో ఎరాజ్‌పల్లి గ్రామంలోని హైస్కూల్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చేపట్టిన పనులను పరిశీలించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో బాలగంగాధర్, ఎంపీఓ మధుకర్, ఏపీఓ హేమలత, టెక్నికల్ అసిస్టెంట్ సంగీత, పంచాయతీ కార్యదర్శి సురేష్‌గౌడ్ తదితరులున్నారు.